



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 124 | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# ఆధార్ ధృవీకరణతో ఎరువులు

## - భూసార పరీక్షల కోసం విధానం - సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి-సూర్యవాస్తవం, అక్టోబర్ 9:** భూసార పరీక్షలు నిర్వహించి, వాటి ఫలితాలు ఆధారంగా రబీలో రైతులు సూక్ష్మపోషకాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ వచ్చే వ్యవసాయ సీజన్‌కు భూసార పరీక్షలకు సంబంధించి ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించాలన్నారు. పొలం విస్తీర్ణం ఆధారంగా, ఆధార్ ధృవీకరణలతో ఎరువులు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో రైతుబజార్ల ఆధునీకరణకు భూమి ఎంత అవసరమో అంచనా రూపొందించాలన్నారు. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లకు అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు చేసుకోవాలని, దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని అన్నారు. హెచ్డీ బర్లీ పొగాకుకు మార్కెట్ డిమాండ్ కోసం నాలుగు జిల్లాల్లో పొగాకు సాగుకు క్రాఫ్ హాలిడే ప్రకటించాలన్నారు. ఈ నెల 11 ప్రధాని ప్రారంభించనున్న ధన్ ధాన్య కృషీ యోజన కింద ఏ పంటలకు ఎక్కువ ప్రయోజనం కలగులుగుందో చూసి ఆ పంటలను ప్రోత్సహించాలన్నారు. గతంలో రాష్ట్రం కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేదని, ఇప్పుడు 8 రెట్లు పెరిగిందన్నారు. ఇందుకు కారణాలు విశ్లేషించాలని సూచించారు. ప్రతి పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలని, రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ ఓరియంటేషన్ జరగాలన్నారు. ఉల్లి, టమోటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చు ఎంత ఉందనేది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. టేబుల్ వెరైటీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అరటి పంటకు దేశీయంగా, విదేశాల్లో వినియోగం అధికంగా ఉందన్నారు. ఉద్యాన పంటల సాగు దేశీయ మార్కెట్లతోపాటు ఎగుమతులు చేసేందుకు లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. వ్యవసాయ రంగంలో, అనుబంధ రంగాల్లో ఉత్పత్తులుగా వచ్చే పట్టగొడుగుల సాగు పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, సర్కులర్ ఎకానమీలోకి పుట్టగొడుగుల సాగు తీసుకురావాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలని,ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణకు లైన్ క్లియర్

## - శాంతి ప్రణాళిక తొలి దశపై హమాస్, ఇజ్రాయిల్ సంతకాలు
## - నెతన్యాహూపై మోడీ ప్రశంసలు



**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** నిత్యం బాంబు దాడులు, కాల్పుల మోతతో దద్దరిల్లుతున్న గాజాలో నిశ్శబ్ద వాతావరణం నెలకొనబోతోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలోని తొలి దశకు హమాస్, ఇజ్రాయిల్ అంగీకరించి ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీంతో గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణకు మార్గం సుగమమైంది. తాజా పరిణామాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు ప్రపంచ నేతలు స్వాగతించారు.

- మిగతా 2లో..

# ఏపీ పోలీసులకు.. డీజీపీ వెన్నుదన్ను!




**విజయవాడ ప్రత్యేక ప్రతినిధి-సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** పోలీసు సిబ్బంది, ఆయా కుటుంబాల శ్రేయస్సు, సంక్షేమం నిమిత్తం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీసు సిబంది, వారి కుంటుంబాలు ఆయురా రోగ్యాలతో చల్లగా ఉంటేనే పోలీస్ శాఖ మరింత పటిష్టమైన సేవలు అందించ గలుగుతుందని ఆయన అన్నారు. పోలీసు అధికారుల సంఘ నేతలతో గురువారం డీజీపీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం పోలీస్ శాఖ పరంగా అమలు జరపాల్సిన కార్యక్రమాల గురించి వారితో చర్చించారు.

- మిగతా 2లో..

- సంక్షేమం పట్ల వరాల జల్లు
- రాష్ట్ర సర్కారు ప్రత్యేక శ్రద్ధ
- పోలీసు కుటుంబాలకు పూర్తి భరోసా
- డీజీపీ భేటీలో సంఘ నేతలు
- కృతజ్ఞతా పూర్వక సత్కారం

# ఫార్మా కాలుష్యంపై సమగ్ర అధ్యయనం



## - సమయం కావాలని కోరగా నిరసన తెలిపిన మత్స్యకారులు
## - పట్టించుకోకుండా ప్రసంగించిన ఉపముఖ్యమంత్రి

**కాకినాడ-సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ఫార్మా పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యంపై సమగ్ర అధ్యయనం చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ%ొ%పిఠాపురం నియోజకవర్గంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమల కలుషిత జలాలు నేరుగా సముద్రంలో కలుస్తుండటంతో నష్టాన్ని అరికట్టేందుకు,

- మిగతా 2లో..

# చీఫ్ జస్టిస్‌పై దాడి.. మతోన్మాద చర్య..!



- సీనియర్ న్యాయవాది
- జవహర్ అలీ ఖండన
- దేశం ద్రోహం కేసు
- నమోదుకు డిమాండ్
- రాజ్యాంగ పరిరక్షణతోనే దేశ ప్రజలకు రక్షణ..

కాకినాడ ప్రతినిధి-సూర్యవవస్తవం, అక్టోబర్ 9: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై .. ఉన్మత్త న్యాయవాది జరిపిన దాడి దేశ చరిత్రలో నే తీవ్ర దిగ్భ్రాంతి కరమని, నిండు ధర్మాసనం ముందు దాడి జరిగిన రోజు బ్లాక్ డే అని ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ జవహర్ అలీ పేరొన్నారు. చీఫ్ జస్టిస్ పై ఉన్మాది జరిపిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కాకినాడలో గురువారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత దశాబ్దంగా దేశంలో మతోన్మాదం వెర్రితలలు వే స్తుందని, మతం ముసుగులో ఉన్మాదులు అకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు. అభంశుభం తెలియని ఆడబిడ్డలపై ..అత్యాచారాలకు ఒడిగట్టిన నిందితులకు మేళతాళాలతో ఊరేగించే ఉన్మత్తులు ఈ దేశ రాజ్యాంగానికి, అత్యున్నత న్యాయవ్యవస్థకు అపహాస్యం చేస్తున్నారని, మానవీయ విలువలకు ద్రోహం తలపెడుతున్నారని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రతిష్ఠను, అత్యున్నత న్యాయాధికారి విశిష్టతను అగౌరవ పరిచిన ఉన్మాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి ఆషామాషీ విషయం కాదని, ఈ దేశ న్యాయ వ్యవస్థపైనే కాకుండా భారత రాజ్యాంగంపైనే దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ దేశంలోని లౌకిక వాదులు , ప్రజాస్వామ్య ప్రియులు, వాస్తవ దేశ భక్తులు మతోన్మాదం నుండి, ఉన్మాదుల దాడుల నుండి ఈ దేశాన్ని, దేశ ప్రజలను, దేశ న్యాయ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని , కాపాడి.. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జవహర్ అలీ పిలుపునిచ్చారు. చీఫ్ జస్టిస్ పై దాడి జరిపిన నిందితుడిపై దేశద్రోహం కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించడం ద్వారా ఉన్మాదుల అకృత్యాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# పేదవాడికి వైద్యాన్ని దూరం చేస్తారా?

## - వైసిపి అధినేత వైఎస్ జగన్
## - మాకవరపాలెం మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన

**అనకాపల్లి-సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** 'ఆధునిక దేవాలయాలను ఎలా ప్రైవేటుపరం చేస్తారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే పేదవాడికి వైద్యం ఎలా అందుతుంది' అని టిడిపి కూటమి సర్కారును వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం గ్రామం వద్ద మెడికల్ కాలేజీ నిర్మాణాలను సందర్శించారు. తొలుత విశాఖ ఎయిర్‌పోర్టు రోడ్డు మార్గంలో ఎన్ఎడి జంక్షన్, పెందుర్తి, అనకాపల్లి, తాళ్లపాలెం మీదుగా మాకవరపాలేనికి జగన్ చేరుకున్నారు.

- మిగతా 2లో..



Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



## సంపాదకీయం

# పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఏ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారుప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

## పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్ కు సమీపంలో ఉన్న పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని గురువారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు.శిథిలావస్థకు చేరుకోవడంతో సదరు భవనంలో ఎలాంటి కార్యకలాపాలు జరుగకుండా గత కొన్నేళ్ల నుండీ నిలిపి వేశారు. విలువైన ఆ ప్రాంతంలో సదరు పాత భవనాలను తొలగించి ఆ స్థలంలో నూతన భవనాలను నిర్మిస్తే జిల్లా పోలీసుశాఖకు ఉపయోగంగా ఉంటుందని భావించిన జిల్లా ఎస్పీ అనంతరం టూటౌన్ పోలీసుస్టేషన్ వెనుక ఉన్న సిబ్బంది క్వార్టర్స్ మరియు ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీతోపాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐలు శ్రీకాంత్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ మధు, ఎస్సై రాంబాబు, తదితరులు ఉన్నారు.





## సీఐ వెంకటరమణ, ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో గ్రామసభలు

**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ , బొమ్మనహాళ్ ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.....ఇటీవల జరిగిన దొంగతనాలు ఏవిధంగా జరిగాయి... ఎలాంటి జాగ్రత్తలు తీసుకోంటే దొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చో జాగ్రత్తలు తెలియజేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని... ముఖ్యంగా సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ఉండవచ్చో జాగ్రత్తలు సూచించారు. రోడ్ యాక్సిడెంట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి చైతన్యం చేశారు.బాల్య వివాహాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు... ఒకవేళ జరిగితే దానివలన పర్యవసనాలు, చట్టాలపై అవగాహన చేశారు.శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషించే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులను సి.ఐ కోరారు. గ్రామంలో ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని... ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## 'ఐరాడ్' యాప్‌లపై అవగాహన సదస్సు

**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లోని రిసెప్షనిస్టు, కంప్యూటర్ ఆపరేటర్లు, రైటర్లకు ఒక రోజు ఐరాడ్ యాప్ పై అవగాహన శిక్షణ



జరిగింది.పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వచ్చే పిటీషన్లను ప్రజల నుండీ స్వీకరించి పి జి ఆర్ ఎస్ పోర్టల్ లో ఎలా అప్లోడ్ చేయాలి... ఆ తర్వాత వాటి పరిష్కారానికి ఎలా చొరవ చూపాలో వివరించారు. ప్రజలకు త్వరితగతిన వారి సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు మెరుగైన సేవలు ఎలా అందించవచ్చో సుశిక్షితులైన అధికారులచే తర్ఫీదునిచ్చారు.రోడ్డు యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వ స్కీమ్స్ మరియు ఇన్సురెన్స్ క్లైయిమ్స్ ద్వారా లబ్ధి చేకూరేందుకు ఆయా రోడ్డు ప్రమాదాల సమగ్ర వివరాలు (జీపీఎస్, ఫొటోలు, వాహన సమాచారం) ప్రమాద స్థలంలోనే డేటా ఎంటర్ చేయడానికి అందుబాటులో ఉన్న ఐరాడ్ యాప్ లో ఎలా నమోదు చేయాలో అవగాహన కల్పించారు. స్థానిక డిటిసి ( డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ ) లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో డిటిసి డీఎస్పీ సూర్య నారాయణరెడ్డి, ఐరాడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సోమ్లానాయక్, డిటిఆర్బీ సి.ఐ విజయభాస్కర్ గౌడ్ లు ఈ రెండు అంశాలపై సమగ్రంగా అవగాహన చేశారు.



## డైవర్షన్ రాజకీయం చేసిన జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్పారు

### డిజిటల్ బుక్‌లో వైసీపీ నాయకుల మీదే ఫిర్యాదులు వస్తున్నాయి

### సోమందేపల్లిలో రూ.50 లక్షలతో నిర్మించిన - పి హెచ్ సి అదన భవనం ప్రారంభించిన మంత్రి సవిత

**సోమందేపల్లి, సూర్య వాస్తవం అక్టోబర్ 9:** ప్రజా వేదిక కూల్చడం తెలిసిన జగన్, తనకోసం ప్యాలెస్ పై ప్యాలెస్ కట్టుకొనే జగన్ మెడికల్ కాలేజీలు ఎందుకు పూర్తి చేయలేదంటూ సూటిగా ప్రశ్నించారు మంత్రి సవిత, శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక వైద్య భవనాన్ని గురువారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి డైవర్షన్ రాజకీయాలు మొదలు పెట్టారని జగన్మోహన్ రెడ్డి డ్రైవర్స్ రాజకీయాలను గమనించిన ప్రజలు వైసిపి పార్టీనే డైవర్షన్ చేశారన్నారు, జగన్ మెడికల్ కాలేజీలు పై చేస్తున్న విష ప్రచారంపై మండిపడ్డారు. ప్రజా వేదిక కూల్చడం తెలిసిన జగన్‌కు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకోవడం తెలిసిన జగన్ కు తనకోసం ప్యాలెస్ పై ప్యాలెస్ కట్టుకొని జగన్‌కు మెడికల్ కాలేజీలు నిర్మించడం తెలియదా అంటూ ప్రశ్నించారు. 2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ హాస్టల్





నిర్మాణాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే గాలికి వదిలేసారు, మేము కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన మెడికల్ కాలేజీలను వదిలివేయవచ్చు కానీ పేద ప్రజలకు నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అందాలని తిరిగి పీపీపీ పద్ధతిలో ప్రారంభించ దలచామని, ఎన్ని బెదిరింపులకు పాల్పడిన మెడికల్ కాలేజీలో పూర్తి చేస్తామని మంత్రి సవిత అన్నారు.. వైసిపి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని, వారు ప్రారంభించిన డిజిటల్ బుక్ లో ఎవరి పేర్లు ఉన్నాయో అందరికీ తెలిసిందేనని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26న వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

### కార్యక్రమానికి విగ్రహ దాత, రాష్ట్ర మంత్రి సవితమ్మని ఆహ్వానించిన గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులు

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** తొలితరం స్వాతంత్ర సమరయోధులు, రేనాటి వీరుడు శ్రీ వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ ఈ నెల 26న ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం గోరంట్ల పట్టణంలో జరగనుంది, ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులు విగ్రహ ఆవిష్కరణ ప్రతులను వడ్డే ఓబన్న విగ్రహ దాత, రాష్ట్ర బీసీ సంక్షేమం ఈడబ్ల్యూఎస్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకి అందించి ఆహ్వానించారు,వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర కుటుంబ



సభ్యులందరినీ సమన్వయపరచుకొని వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని విగ్రహ దాత, మంత్రి సవితమ్మ గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులకు సూచించారు. కార్యక్రమంలో గోరంట్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే రామాంజనేయులు, గౌరీ వారి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వడ్డే అమర్ నాథ్ మాజీ సర్పంచులు నిడిమామిడప్ప, బాలకృష్ణ తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర డీలర్ వడ్డే రమణ వడ్డెర సంఘం నాయకులు వడ్డే శ్రీనివాసులు, వడ్డే హనుమన్న, రఘు తదితరులు పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

- అధికారుల వ్యవహరిస్తున్న శైలిపై మండిపడ్డారు ప్రజా ప్రతినిధులు.
- ఏ విషయమైనా గ్రామ ప్రథమ పౌరుడికి అధికారులు తెలియజేయట్లేదు
- విద్యుత్ సిబ్బంది తీరుపై హనుమాపురం సర్పంచ్ అసహనం



**కనేకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** కనేకల్ మండలం లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమా వేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమా వేశం సభ్యుల విభేదాలతో రసాభాసగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా కొంతమంది అధికారులపై మండిపడ్డారు ప్రజా ప్రతినిధులు. ఏ విషయమైనా గ్రామ ప్రథమ పౌరులకు కొంత మంది అధికారులు తెలియజేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమపురం సర్పంచ్ జయరాం చౌదరి మాట్లాడుతూ ఒక ట్రాన్స్ఫార్మర్ స్తోమతను బట్టి ఎక్కువ కనెక్షన్లు ఎలా ఇచ్చారని విద్యుత్ అధికారులకు ప్రశ్నించారు. విద్యుత్ సిబ్బంది తీరుపై వివరణ కోరారు మండల కోఆప్షన్ మెంబర్ చిన్న శర్మాస్.. కరెంట్ బిల్లులు ఇష్టానుసారంగా వస్తున్నాయని ప్రజా ప్రతినిధి పరిస్థితి ఇలా ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని సంబంధిత అధికారికి ప్రశ్నించారు కో ఆప్షన్ మెంబర్. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని ఆ శాఖల నుంచి ప్రజలు పొందిన ప్రయోజనాల గురించి ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు



**కనేకల్, సూర్య వాస్తవం అక్టోబర్ 9:** పోషణ మాసోత్సవ కార్య క్రమాల సందర్భంగా గురు వారం కనేకల్ మండలంలోని 16వ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ నాగమణి ఆధ్వ ర్యంలో "తక్కువ కొవ్వు.. చక్కెర వంటల ప్రదర్శన" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నాగమణి మాట్లాడుతూ, "మన ఆహారంలో అధిక చక్కెర మరియు నూనె వాడకం వలన మధుమేహం, ఊబకాయం, హృదయ సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నాయి. వీటిని నివారించాలంటే ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవర్చుకోవాలి. తక్కువ చక్కెర, తక్కువ నూనె వంటలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి" అని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు ఈ సందర్భంగా జాగరితో చేసిన పాయసం, రాగి జావ, పండ్ల సలాడ్, తక్కువ నూనెతో చేసిన ఉప్మా, కూరగాయల సూప్ వంటి వంటకాలను ప్రదర్శించారు. వాటి తయారీ విధానం మరియు పోషక విలువలను వివరించారు. ఈకార్యక్రమంద్వారా ప్రజల్లో పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంపు లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నాగమణి, అంగన్వాడీ వర్కర్ నాగరత్నమ్మ అంగన్వాడీ హెల్పెర్ సుజాత , సెక్టార్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

- డివిజన్ స్థాయిలోనూ సత్తా చాటాలి: ఎంఈవోలు గంగిరెడ్డి, సునీత





**చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** పాఠశాల క్రీడలలో భాగంగా మండల స్థాయి టోర్నమెంట్ లో జరిగిన అండర్ 14, అండర్ 17 సెలక్షన్లలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు, డివిజన్ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి తమ క్రీడా స్ఫూర్తిని తో పాటు మానసిక దృఢత్వాన్ని కూడా పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి గంగిరెడ్డి, ఎంఈఓ 2 సునీతలు పేర్కొన్నారు. గురువారం పాఠశాల క్రీడలలో భాగంగా కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయిలో నిర్వహించిన క్రీడలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారులు అభినందించారు. ఈ క్రీడా ఎంపికలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డివిజన్ స్థాయిలో కూడా తమ ప్రతిభను చాటుకోవాలని వారు తెలిపారు. క్రీడా పోటీల ఎంపికలో భాగంగా విద్యార్థులకు కబడ్డీ ,ఖో ఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బ్యాట్మెంటన్ వంటి క్రీడలను రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి మండల కోఆర్డినేటర్ పోలంకి గణేష్ బాబు, కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య పర్యవేక్షణలో, చెన్నూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి సాగర్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్బమ్మ నేతృత్వంలో ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది.

## డీజీపీ వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు

- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ, ఓ చానల్ లో ప్రసారం చేయడం సరికాదని ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు, ఆ కథనాన్ని ఉటంకిస్తూ సోషల్ మీడియాలో ఓ వ్యక్తి పోస్ట్ పెట్టాడని, ఇది సరి కాదన్నారు. పోస్ట్ పెట్టిన వ్యక్తిపై పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటా మన్నారు, పోలీసు వ్యవస్థ చట్టపరంగా పనిచేస్తుంది అలాంటి వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోస్టులు పెట్టిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు.

# జీఎస్టీ ధరల తగ్గింపుపై అవగాహన పెంచుకోండి

**పేరూరు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - మాదాపురంలో పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు పరామర్శ**






**రాప్తాడు, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ప్రభుత్వం తాజాగా తగ్గించిన జీఎస్టీ ధరల ప్రకారమే వస్తువులు కొనుగోలు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం పేరూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న వ్యాపారులు, రైతులు, దుకాణాల వద్ద వెళ్లి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. జీఎస్టీ ఎంత మేర తగ్గించారు.. మీరు కొంటున్న వాటిపై ప్రస్తుతం ఎంత జీఎస్టీ వేశారన్నది ఆరా తీశారు. ఎవరైనా పాత జీఎస్టీల ప్రకారం వసూళ్లు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో నాలుగు స్లాబుల ప్రకారం జీఎస్టీ ఉండేదని.. కానీ ఇప్పుడు రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన రైతాంగానికి ఎక్కువగా ప్రయో జనాలు ఉన్నాయన్నారు. రైతులు వాడే పనిముట్ల దగ్గర నుంచి యంత్రాల వరకు అన్నింటి మీద జీఎస్టీ తగ్గించార న్నారు. మరోవైపు మందులపై జీఎస్టీ భారీగా తగ్గించార న్నారు. ప్రతి దుకాణంలో తగ్గిన జీఎస్టీ ధరలు ఉంటా యని.. వీటిని గమనించి కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం మునుపు రామగిరి మండలం మాదాపురం గ్రామానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి ముత్తులూరి నాగభూషణ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామా నికి చెందిన బోయ బ్రహ్మయ్య గతనెలలో అనారోగ్యంతో మరణించగా.. వారి నివాసానికి కూడా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడద్దని మీకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు.

# సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్ కార్యక్రమం





**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని బీజేపీ ఇన్చార్జి గోవర్ధన్ గారు జనసేన ఇంచార్జ్ రాజశేఖర్ ఈ కార్యక్రమానికి హాజరై జీఎస్టీ తగ్గింపు వలన జరిగే ప్రయోజనాలను మరియు నిత్యా అవసరలకు బిల్డింగ్ అవసరమైన పరికరాలు మరి ముఖ్యంగా హాస్పటల్ ఖర్చులు పరీక్షలకు, మందులకు భారీగా తగ్గింపు వర్తింపజేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మెడి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆశలకు, ఏఎన్ఎంలకు కోలోక్టిడ్ పీహెచ్సీ మరియు పుచ్చకాయల మాడ వైద్య సిబ్బంది కలుగు లాభాలను వారు తెలియజేశారు. ఇందులో వేసి సూపర్వైజర్లు సాయిబాబా వెంకటేశ్వర్లు ప్రకాష్ వరలక్ష్మి గంగ రత్నమ్మ మరియు ఎంపీహెచ్ఏలు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**







**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9 :** జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు అన్ని విధాల తోడ్పాటు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ కోరారు. గురువారం ఉదయం అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ లో అనంతపురం ఉమ్మడి జిల్లాల 2025- 26 వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా గ్రంధాల సంస్థ పర్సన్ ఇంచార్జ్ శివ్ నారాయన్ శర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 61 గ్రంథాలయాల ద్వారా ప్రజలకు, పాఠకులకు సేవలు అందించడం జరుగుతున్న నేపథ్యంలో దాతలు,స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి గ్రంథాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా దత్తత తీసుకోవచ్చునని కోరారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు నిధులు సమకూర్చిన దాతల యొక్క పేర్లను గాని లేదా వారు సూచించిన పేర్లను సంబంధిత గ్రంథాలయా లకు నామకరణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రంథాలయాల్లో పనిచేస్తున్న అధికా రులు ఉద్యోగ సిబ్బందిలో సమన్వయం కొరవడినదని గుర్తించడం జరిగిందని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. శాఖకు మంచిపేరు తెచ్చే విధంగా తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని అలాగే వారి పరిధిలో ఉన్న ఆయా గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికరూపొందించాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి పరచడంతో పాటు ప్రజలకు మరింత చేరువగా చేయడానికి గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు పాఠకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నిసౌకర్యాలు ఆయా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల ద్వారా గ్రంథాలయాలకు రావలసిన బకాయి పనులను వెంటనే చెల్లించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయమై ప్రత్యేకంగా సమావేశం నుంచే సంబంధిత శాఖ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాలనుమెరుగుపరిచి వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను మంచి వాతావరణంతో తీర్చిదిద్దేందుకు సంపూర్ణ సహ కారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. మరియు ముఖ్యంగా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మూలమైన సి.ఎస్.ఆర్ నిధులు ప్రధానమని దీనికై దాతలు ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశ్రామికవేత్తలు తగినంతగా చేయూత నివ్వాలని కోరారు. గ్రంథాలయాలు నేటి సమాజంలో ఎంతో కీలక పాత్ర వహిస్తున్నాయని ప్రజలకు, విద్యార్థులకు, పాఠకులకు నిరుద్యోగ యువతకు ఎంతగానో దోహద పడుతున్నాయని జాయింట్ కలెక్టర్ తెలి పారు. గ్రంథాలయాల వార్షికఆదాయ వ్యయములు గురించి కూడా జాయింట్ కలెక్టర్ సమావేశంలో సమీక్షించారు. 2025-26 వార్షిక సంవత్సరమునకు సంబంధించి మొత్తం రూ.17.12కోట్ల బడ్జెట్ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రాజారామ్మోహన్రాయ్ లైబ్రరీనిధులను తెప్పించి సిబ్బంది జీతభత్యాలు ఇతర మంజూరు, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రంథాలయాల్లో మరమ్మ త్తులు వస్తుసామాగ్రి, మరుగుదొడ్ల నిర్మాణం నిరుద్యోగ యువతకు అవసరమైన పోటీ పరీక్షల మెటీరియల్ ను తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న పుస్తకాలను ఎంపికచేసి ఆయా గ్రంథాలయాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రంథాలయాల అభివృద్ధికి రూపొందించిన వార్షిక ప్రణాళిక నివేదికపై ఒక సందర్భంలో జాయింట్ కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వయో జన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్, విద్యాశాఖ అధికారి జిల్లా పంచాయతీ అధికారి వారిని సమన్వయం చేసుకొని బడ్జెట్ రూపొందించాలన్నారు. జిల్లాలోని శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాల స్థానంలో కొత్తవాటి భవనాల నిర్మాణాలకు తగిన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయాల దగ్గర క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేసి గూగుల్ ఫామ్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేక రణ జరగాలని గ్రంథాలయ ఉద్యోగ సిబ్బంది పనితీరుపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆదేశించారు. వచ్చే అభిప్రాయాలను తనకు తెలియజేయాలని ఆదేశిం చారు. రాజారామ్మోహన్రాయ్ లైబ్రరీ నిధులతో గ్రంథా లయ పుస్తకాలను పాఠకుల సౌకర్యార్థం తెప్పించాలని ఇందుకు ఉన్నతాధికారులతో తాను కూడా సంప్రదించి నిధులు అనుమతులు వచ్చేవిధంగా కృషి చేస్తానని తెలి పారు. రానున్న సమావేశంలో సమగ్ర వివరాలతో కూడిన నివేదికను ముందస్తుగా తనకు సమర్పించాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా పాఠకులతో మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంథాలయం ద్వారా అందుతున్న పుస్తక సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయంలోని పుస్తకా లను సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం సందర్శకుల రిజిస్టర్ లో జాయింట్ కలెక్టర్ సంతకం చేశారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీ సభ్యులైన వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్, డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు, డిపిఓ ఏవో సోమశేఖర్, సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, డిప్యూటీ లైబ్రరీ కమ్మన్న కిరణ్, రామాంజనమ్మ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వైఫల్యాలపై శంఖానాదం పూరించాలి

## ప్రజల్లోకి కమిటీలను బలోపేతం చేయండి - రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** రాజంపేట ఆకేపాడు ఎస్టేట్ నందు జరిగిన అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి విస్తృతస్థాయి సమావేశంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కూటమి వైఫల్యాలపై శంఖానాదం పూరించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాజంపేట ఆకేపాడు ఎస్టేట్ నందు గురువారం జరిగిన అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పాల్గొనగా, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా నలుమూలలా నుంచి పెద్దయెత్తున తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. కమిటీలను త్వరితగతిన పూర్తిచేసి, క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. పుంగనూరు నియోజక వర్గంలో 14 వేల మందితో వైఎస్ఆర్ సిపి కమిటీల నియామకం పూర్తి చేయడం అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. పార్టీకి పనిచేసే కార్యకర్తలు, నాయకులను గుండెల్లో పెట్టుకుంటామని పార్టీ అధినేత వైఎస్ జగన్ చెప్పారని ఆయన గుర్తుచేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని కూటమి ప్రభుత్వంలో ములకల చెరువులో రోజుకు 3వేల కేసులు అంటే 1.40 లక్షల బాటిళ్ల కల్తీ మద్యం తయారవుతోందన్నారు. ఈ బాటిల్ తయారీకి కేవలం రూ.10 మాత్రమే ఖర్చవుతుందన్నారు. అంటే రోజుకు 1.50 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇలా ఒక ములకల చెరువు ఒకటే కాదని, ఇబ్రహీంపట్నం, కందుకూరు, నర్సీపట్నం తదితర ప్రాంతాలలో కల్తీ మద్యం పట్టుబడిందన్నారు.



**మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**

మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గండికోట, నంది కొట్కూరు తదితర ప్రాంతాలలో జరిగిన ఘటనలలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.

**ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన అనేక హామీలు అధికారం చేపట్టి ఏడాదిన్నర దాటినా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే ఉద్దేశ్యంతో 17 మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్ తీసుకువచ్చారన్నారు. పేద వాడికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

## చంద్రపల్లి చెరువుకు నీరు తెప్పించిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**ప్యాపిలి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సహకారంతో ప్యాపిలి మండలం చంద్రపల్లిలో చెరువులకు నీరందించి మరొకసారి రైతుల పక్షపాతి అని కూటమి ప్రభుత్వం నిరూపించుకుందని హుస్సేనాపురం, చంద్రపల్లె రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నెరవేర్చినందుకు చంద్ర పల్లి గ్రామ చెరువు కింద ఉన్న గ్రామాల రైతులతో కలిసి సూర్య ప్రకాశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి.లక్ష్మీనారాయణ ప్యాపిలి, బిజెపి మండల అధ్యక్షులు కే.బి.దామోదర్‌నాయుడు, ఆదినారాయణ హుసేనాపురం టిడిపినాయకులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి, జనార్ధన్ పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫారూక్ షిబ్లి వినతి

**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు అమలు పరచవలసిన పథకాలు, ఇచ్చిన హామీలు, మరియు పెండింగ్ లో ఉన్న పలు అంశాలను పరిశీలించి త్వరితగతిన అమలు చేయగలరని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు గురువారం ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఫారుక్ షిబ్లి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నందుకు ఎంహెచ్‌పీఎస్ ద్వారా అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తూ, అలాగే సూపర్ సిక్స్ పథకాల్లో మరి ముఖ్యంగా తల్లికి వందనం ద్వారా అధికమంది ముస్లింలు లబ్ది పొందటం జరిగింది. ఇందుకు తమరికి మరియు విద్యాశాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ బాబు కి ధన్యవాదాలు తెలియజేసినారు. ఆంధ్ర రాష్ట్రంలో 2024లో జరిగిన ప్రతిష్టాత్మక ఎన్నికల్లో తెలుగుదేశం (కూటమి) అఖండ విజయాన్ని సాధిస్తూ కనివిని ఎరుగని రీతిలో 164 స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కూటమి అభ్యర్థులకు సవాలుగా ఉన్న, ముస్లిం జనాభా అధికంగా ఉండే రాయలసీమ ప్రాంతంలో సైతం కూటమి అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారు. 2014లో ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకుంటూ ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి అమలుచేసిన పలు సంక్షేమ పథకాలను ప్రత్యేకంగా 2024 ఎన్నికల్లో ముస్లింలు గుర్తుకు చేసుకోవడం ద్వారా అత్యధిక శాతం ముస్లిం మైనారిటీలు కూటమి అభ్యర్థులకు పట్టం కట్టడం జరిగినది. 2024 ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను, పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను మీ దృష్టికి తీసుకు రావడం జరిగిందని ఆ పత్రంలో పేర్కొన్నారు.



- ఇమామ్ మౌజ్జన్ గౌరవ వేతనాలు గత 11 నెలలు పెండింగ్‌లో ఉన్నాయి. 6 నెలల పాస్టర్ల గౌరవ వేతనాలు పెండింగ్‌లో ఉన్నవి. త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి.
- మద్రస నవీన విద్య పథకం అమలు కొరకు అభ్యర్థనలు తెలిపారు.
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరు చేయాలని కోరారు.
- దుల్హన్ పథకం అమలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.
- మస్జీద్ నిర్వహణ కొరకు ఇవ్వ వలసిన 5000/- రూపాయలు ఇవ్వాలని మనవి.
- విదేశీ విద్యా పథకం అమలు చెయ్యాలని మనవి.
- అర్హత కలిగిన ఇమాములకు ఖాజీ పోస్టులు ఇవ్వాలని మనవి. అలాగే రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో మసీదులు షాదిహానాలు ఈద్గాల నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించాలని మనవి.
- హజ్ యాత్రకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం దగ్గర అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అలాగే అందరూ హాజీలకు రూ.లక్ష సబ్సిడీ ఇవ్వాలని మనవి.
- పి ఎం జె బి కే వై, పీఎం విశాఖ, ఎన్ ఎం ఎఫ్ డి సి ద్వారా కేంద్ర నిధులు కొరకు కృషి చెయ్యాలని మనవి.
- కడప ఇజ్తేమా కొరకు అవసరమైన నిధులు కేటాయించాలని మనవి.
- దూదేకుల కార్పొరేషన్ కు 100 కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు కాబట్టి దాన్ని త్వరితగతంగా అమలు చేయాలని మనవి.
- ఉర్దూ అకాడమీ కొరకు ప్రత్యేకంగా ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని మనవి.

## క్రికెట్ టోర్నీ విజేతకు బహుమతి ప్రదానం



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** పత్తికొండ జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగినటువంటి అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్లో విజేత అయినటువంటి కర్నూలు జట్టుకు ట్రోఫీలు ప్రశంసా పత్రాలను అందజేసిన డాక్టర్ సుంకన్న ఆలంకొండ రామాంజనేయులు. వీరు మాట్లాడుతూ పత్తికొండ జూనియర్ కాలేజీ లో జరిగినటువంటి అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ కు మమ్మలను ముఖ్య అతిథులు ఆహ్వానించడం విజేతలకు మా చేతి ద్వారా బహుమతులను అందజేయడం చాలా ఆనందంగా ఉందని అలాగే పిల్లలు మానసికంగా ఉల్లాసంగా గడపడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తద్వారా పత్తికొండలో జరిగేటటువంటి క్రీడలు గాని ఇతర ఏ సాంఘిక కార్యక్రమాలకైనా ముందుంటామని వీరన్నారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, జిలాన్, రహీం బాష, చందు నాయక్, శ్రీనివాసులు, యోగేష్, బద్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అన్నమయ్య జిల్లాలో ఆర్టీసీ ఎండీ పర్యటన



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** అన్నమయ్య జిల్లా, రాయచోటి మరియు మదనపల్లి లో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. ద్వారకా తిరుమల రావు పర్యటన చేయడం జరిగింది. గతంలో ఆంధ్రప్రదేశ్ కు డీజీపీగా విశేష సేవలందించిన ద్వారకా తిరుమల రావుని, మదనపల్లి వెన్నెల గార్డెన్ లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ప్రజారవాణా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై వారిరువురూ ఆత్మీయంగా చర్చించుకున్నారు. జిల్లాలో బస్సు ప్రయాణికుల భద్రతను మరింత పెంచడం, ముఖ్యంగా బస్ స్టేషన్లలో భద్రతా చర్యలను పటిష్టం చేయడంపై చర్చించారు. సీహెచ్. ద్వారకా తిరుమల రావు (ఆర్టీసీ ఎండీ) మాట్లాడుతూ.. "ఆర్టీసీ ప్రయాణికులకు నిరంతరం సురక్షితమైన మరియు నమ్మకమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉందని, జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. పోలీస్ శాఖ సహకారంతో బస్సులు, బస్ స్టేషన్లలో భద్రతను మరింత పెంచుతామని, ప్రజలు నిర్భయంగా ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలన్నారు. జిల్లా ఎస్పీధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ఉన్నత పోలీస్ అధికారిగా సేవలందించి, ప్రస్తుతం ఆర్టీసీకి సారథ్యం వహిస్తున్న ద్వారకా తిరుమల రావు అన్నమయ్య జిల్లాకు రావడం మాకు చాల గౌరవం, సంతోషం గా ఉందని, ప్రయాణికుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత, ముఖ్యంగా మహిళా ప్రయాణికుల రక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో డీస్పీ, పోలీసులు పాల్గొన్నారు.

## మదనపల్లె పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** మదనపల్లె 1వ పట్టణ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు, కేసుల పురోగతిని పరిశీలించిన ఎస్పీ అనంతరం పోలీసు అధికారులతో, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా స్వీకరించి, త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. పోలీసు స్టేషన్‌ను ప్రజలకు నమ్మకం కలిగించే కేంద్రంగా తీర్చిదిద్దాలి. నేర నియంత్రణలో వేగవంతమైన చర్యలు తీసుకోవాలి. క్రమశిక్షణ, పారదర్శకత పాటించడం ద్వారా పోలీస్ విభాగం ప్రతిష్టను కాపాడుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ఆధునిక పోలీసింగ్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డీఎస్పీ శ్రీ యస్. మహేంద్ర, 1వ పట్టణ సీఐ శ్రీ రఫీ, ఎస్ఐలు శివకుమార్, అన్సర్ బాషాతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో అవగాహన పెంచండి

◆ **ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో అవగాహన పెంచి ఆయుర్వేద చికిత్సలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఎలా కృషి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా గురువారం గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయుర్వేద వైద్యాధికారిని డాక్టర్ పి సునీతతో ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచాలని ఎంతమంది వస్తున్నారు, క్యాంపులు నిర్వహిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వైద్యాధికారిని సునీత మాట్లాడుతూ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సిహెచ్సి క్యాంపస్ లో మందులు అందుబాటులో ఉన్నాయనీ, ప్రతి రోజు 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నామని, దీర్ఘకాలిక రోగాలకు మోకాళ్ల నొప్పి, నడుము నొప్పి, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, కిడ్నీలలో రాళ్లు, అలర్జీలు, చర్మవ్యాధులు, జీవన శైలి వ్యాధులైన షుగర్, బీపీ తదితర వాటిపై మందులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. వైద్యారోగ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ తప్పనిసరి

**కనేకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో పనిచేస్తున్నటువంటి శ్రామికులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఏపీవో సుధాకర్ తెలియజేశారు. గ్రామీణ ఉపాధి శ్రామికుల జాబ్ కార్డులో ఎంతమంది పేర్లు ఉంటే వాళ్లందరూ కూడా కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఒకవేళ జాబ్ కార్డు ఉండి కూడా ఈ కేవైసీ చేయించుకోని ఎడల జాబ్ కార్డు వాడుకలో ఉండదు అని ఉపాధి హామీ పనికి అర్హులు కారని తెలియజేశారు. జాబ్ కార్డు ఉండి కూడా గ్రామాల్లో లేనివారు ఎక్కడ ఉన్నా సరే తమ స్వగ్రామానికి వచ్చి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ చేత ఈ కేవైసీ చేయించుకొనవలెనని అన్నారు. ఈ కేవైసీ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిందని అందరూ కూడా తూచా తప్పకుండా ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు.

## కౌశలం సర్వేను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

◆ముున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగులు అందరూ కౌశలం సర్వేను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కౌశలం సర్వే 10వ తరగతి నుంచి ఆపై చదువుకున్న ప్రతి ఒక్కరు కౌశల్యం సర్వే నువ్వు చేయించుకోవాలని తెలిపారు.50 సంవత్సరాల లోపల చదువుకున్న ప్రతి ఒక్కరు సచివాలయంలో కౌశలం సర్వే చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించినటువంటి లింకు ద్వారా ప్రతి ఒక్కరు ఈ సర్వే ను పూర్తి చేయాలన్నారు. సర్వే లింకు పూర్తి చేసుకున్న అందరికీ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఇంటి దగ్గరే ఉండి పని చేసుకొని లబ్ధి పొందడానికి సహాయం చేస్తారని తెలిపారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ సర్వే ను 2,3 రోజుల్లో పూర్తి చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు సచివాలయ సెక్రటరీని సంప్రదించాలనిమీకు సమాచారం కొరకు సచివాలయ సెక్రటరీని సంప్రదించి సర్వే పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు.

## అనంతపురం ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీగా అరుణకుమారి



**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** అనంతపురం ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీగా అరుణ కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న అరుణకుమారి.. స్వస్థలం కడప జిల్లా. ఆమె అనంతపురంలో పని చేస్తున్నారు. అనంతపురం శిశుగృహలో రెండునెలల పసికందు ఆకలితో అలమటించి చనిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ఈ నేపథ్యంలో ఐసీడీఎస్ పీడీ నాగమణిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఐసీడీఎస్ లో సీడీపీఓల మధ్య కూడా సమన్వయం లేకపోవడం, ఆధిపత్య పోరు కారణంగా ఇంచార్జ్ పీడీ బాధ్యతలు సీడీపీఓలకు అప్పగించకపోవడం గమనార్హం. ఐసీడీఎస్ లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ ఆనంద్.. చొరవ తీసుకొని డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ అరుణ కుమారికి ఇంచార్జ్ పీడీగా నియమించడం విశేషం. ఈ అంశం చర్చనీయాంశమైంది. శుక్రవారం ఆమె ఐసీడీఎస్ ఇంచార్జ్‌పీడీగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## విద్యార్థులకు అభినందనలు



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా గోరంట్ల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విద్యార్థినులను మంత్రి సవితమ్మ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అభినందించారు, బుధవారం బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బాలికా సంరక్షణ చట్టాలు, తదితర అంశాల పైన అవగాహన అనంతరం విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని వేద ప్రజ్ఞ ,నృత్య ప్రదర్శన, గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాల శ్వేత, గీతా లాపన, వర్ధిని ,ఉపన్యాసం సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ తరుణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ విద్యార్థులను శాలవుతో సన్మానించి అభినందించారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన వాటిని ఎదుర్కొని నిలవాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ ప్రమీల , పంచాయతీ డిపిఓ సమత , ఐసిడిఎస్ సిడిపిఓ శాంత లక్ష్మి ,సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో రీసర్వే పనులను త్వరగా పూర్తిచేయాలి

◆జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** జిల్లాలో రీసర్వే పనులను సమయ పరిమితి లో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత రి సర్వే శాఖ అధికారులను ఆదేశించారు,గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రీసర్వే అంశాలపై సర్వే శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రీ సర్వే కార్యక్రమాల పురోగతిపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు,ఫేజ్-2 రీసర్వే మరియు ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ పనులను నిర్దేశిత సమయపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఫేజ్-3 రీసర్వేకు సంబంధించిన సరైన మార్గదర్శకాలు జారీ జేయబడ్డాయని, అధికారులు వాటిని ఖచ్చితంగా పాటిస్తూ కార్యాచరణ అమలును చేపట్టాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఏ విధమైన నిర్లక్ష్యం చోటు చేసుకున్నా, సంబంధిత అధికారులపై తప్పనిసరిగా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని జెసి పేర్కొన్నారు,ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి జిల్లా సర్వే అధికారి విజయశాంతి సర్వే శాఖ డీఏవోలు డిఐఓ లు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో నేరాలను నియంత్రిస్తాం

**నో మట్కా, నోగ్యాంబ్లింగ్ - నిరంతరం సీసీ కెమెరాలతో పర్యవేక్షణ - గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు**

**పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**






**పెనుకొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో జరుగుతున్న పలు నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తామని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ స్పష్టం చేశారు, గురువారం మడకశిర అప్ గ్రేడ్ , రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో, మడకశిర పరిధిలో ఉన్న అమరాపురం , రొళ్ల, అగళి, గుడిబండ పోలీసు స్టేషన్లను ఎస్పీ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు, రికార్డులు, లాకప్ గదులు , కమాండ్ కంట్రోల్ రూమ్ మహిళా హెల్ప్ డెస్క్, స్టేషన్ పరిసరాలు, పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు రికార్డులను పరిశీలించారు. అనంతరం మడకశిర పోలీస్ స్టేషన్లో ఎస్పీ మీడియాతో మాట్లాడారు, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న మడకశిర ప్రాంతంలో ఎలాంటి నేరాలకు అవకాశం ఉంది? క్షేత్రస్థాయిలో వాటికి గల కారణాలను విశ్లేషించి, ఆయా నేరాలను అరికట్టడానికి పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే తగిన ప్రణాళిక సిద్ధం చేసి, అంతర్రాష్ట్ర నేరాలు నియంత్రణపై పూర్తి అవగాహనతో పోలీసు అధికారులు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తామన్నారు. మడకశిర పట్టణంలో 32 అధునాతన సీసీ కెమెరాలు అమర్చామన్నారు. వీటి సహాయంతో నేరస్తులను గుర్తించడం సులభతర మవుతుందన్నారు. మాట్రిక్స్ కెమెరాలు జిల్లా కేంద్రంలోని పోలీసు కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు అన్ని కెమెరాలు సరిగ్గా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రధానంగా సరిహద్దు ప్రాంతాల్లో ఎక్కడో హత్య చేసి, కర్ణాటక సరిహద్దు ఉండడంవల్ల మృతదేహాన్ని ఇక్కడ పారవేయడం వంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయన్నారు. ఇటువంటి వాటిపై కూడా దృష్టి సారిస్తున్నామన్నారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణ, గ్యాంబ్లింగ్, మట్కా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే కదిరి హిందూపురం పోలీసు సర్కిల్ పరిధిలో గంజాయి కార్యకలాపాల నియంత్రణకు పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఒరిస్సా నుంచి హిందూపురం, కదిరి ప్రాంతాలకు గంజాయి కొంతమేర సరఫరా అవుతున్నట్లు సమాచారం ఉందని, పూర్తిస్థాయిలో దీనిని అరికట్టేందుకు గంజాయి విక్రేతలు, రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. సరిహద్దు ప్రాంతంలో జరిగిన, జరుగుతున్న సంఘటనలపై పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేస్తామన్నారు. నో మట్కా... నో గ్యాంబ్లింగ్.. అనే నినాదంతో క్షేత్రస్థాయిలో నియంత్రణకు కృషి చేస్తామన్నారు. గ్యాంబ్లింగ్ ఆర్గనైజర్స్ పైన కేసులు నమోదు చేయడంతో పాటు, కౌన్సిలింగ్ కూడా ఇస్తామన్నారు. అంతేగాక జిల్లాలో అధిక వడ్డీ వ్యాపారం చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో పాతుకుపోయిన పాత హోంగార్డులందరినీ బదిలీ చేశామని, త్వరలో ఆయా ప్రాంతాలకు కొత్త హోంగార్డులను పంపుతున్నామన్నారు. హోంగార్డులకు అంతర్రాష్ట్ర బదిలీలు లేనందున మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నామని, తప్పు చేస్తే సస్పెన్షన్ వేటు వేస్తామన్నారు. నేరస్తులతో చేతులు కలిపే పోలీసు అధికారులు, సిబ్బందిని కూడా సస్పెండ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. సిబ్బంది, వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నప్పటికీ అధిగమించి సత్య సాయి జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎస్పీ గారు తెలియజేశారు. గంజాయి, మట్కా పేకాట, అక్రమ మద్యం, నిర్వాహకులపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఆయా పోలీస్ స్టేషన్లో పరిశీలించిన ఎస్పీ సిబ్బందితో మాట్లాడి వారి యొక్క విధులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్పీ సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట, పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప, సిఐలు నాగేష్ బాబు ,రాజ్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.

# కసాపురం ఆంజనేయుడి ఆలయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

◆వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగం యొక్క 3 అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధులు, డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, రోగ నిర్ధారణ సేవలు, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీ, రైస్ మిల్లులకు ట్యాగింగ్ మరియు తనిఖీ, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజివై) పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపుపై సమీక్ష, ఎస్.సి కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాన్ని పారవేయడం, పెన్షన్ల పునఃమూల్యాంకనం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎస్‌కు వివరించారు. కసాపురం ఆలయానికి 9కోట్ల రూపాయల ఆదాయం ఉండగా, అక్కడ 192మంది ఉద్యోగులు పనిచేస్తున్నా రని, ప్రసాదం మెటీరియల్ కోసం మూడు కోట్ల రూపాయల ఖర్చవుతోందని, దానిని మెరుగుపరుస్తామని తెలిపారు. భక్తులు, దాతల నుంచి సహాయ సహకారాలు పొంది అభివృద్ధికి కృషి చేస్తామని, ఆలయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఈ డా.ఈబి.దేవి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్లనా యక్, డిఆర్డీఏ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్‌భాష, ఎస్ఈ కార్పొరేషన్ ఈడి కుముద, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోండి**

**ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, మెరుగైన పారిశుద్ధ్యం ఉండాలి**

**పీఎం ఆదర్శ గ్రామ యోజన పటిష్టంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, జిఎస్డబ్ల్యూఎస్ 3 అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధులు, మందుల సరఫరా, ఆసుపత్రులలో పారిశుధ్యం మరియు రోగ నిర్ధారణ సేవలు, రీ అసెస్మెంట్ ఆఫ్ పెన్షన్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని వీసీ హాల్‌నుంచి జిల్లాకలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జేసి అభిషేక్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు,విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ చూపుతోంది. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యం పక్కాగా అమలు చేయాలి. అలాగే మందుల సరఫరా రోగనిర్ధారణ సేవలు కూడా పటిష్టంగా నిర్వహించాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా జ్వరాలపై సిహెచ్ సి మరియు పిహెచ్సి వారీగా ప్రతిరోజు సర్వే చేయాలి. ఎందుకు సంబంధించి డేటా పక్కాగా నమోదు చేయాలన్నారు. ఇందులో ఆశ ఏఎన్ఎం లను తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని, జ్వరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వేగవంతంగా నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, డయేరియా వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, మెరుగైన పారిశుద్ధ్యం ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి సంక్షేమ శాఖ అధికారులు తగిన విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. వికలాంగుల పెన్షన్లకు రీ అసెస్మెంట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రతివారంలో బుధ గురు శుక్రవారాలలో వికలాంగత్వ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ కార్యాలయాలను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు సర్వేలను సరైన విధంగా సక్రమంగా నిర్వహించాలన్నారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది అందరూ ప్రతిరోజు సరైన సమయానికి హాజరవుతున్నారా లేదా కూడా తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీపై కూడా తగు సూచనలు జారీ చేశారు,ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాడుతున్న 10 మంది పట్టివేత



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** గుత్తి మండలంలోని జక్కలచెరు వు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న జక్కలచెరువు గ్రామానికి చెందిన10 మందిని అనంతపుర్ జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీస్ ఆదే శాల మేరకు గుంతకల్ డిఎస్పి శ్రీ నివాసులు ఉత్తర్వులు మేరకు ఈ రోజు గుత్తి సీఐ రామారావు మరి యు ఎస్సై సురేష్,మా సిబ్బంది తో కలిసి మాకు వచ్చిన సమా చారం మేరకు పేకాట ఆడుతు న్నటువంటి జక్కలచెరువు గ్రామానికి చెందిన 10 మందిని ప ట్టుకొని వారి వద్ద నుండి 18200 డబ్బులను,పేకముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది.

# 'డ్యూడ్'లో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి



'లవ్ టుడే, డ్రాగన్'లతో రెండు వరుస హిట్‌లను అందించిన హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్యూడ్'తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' వంటి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ నెల 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతున్న 'డ్యూడ్' ఈ సీజన్‌ను నవ్వులు, మ్యూజిక్, ఎమోషన్స్ తో అలరించనుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గురువారం చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.

హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ, సినిమా ప్రమోషన్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందంగా ఉంది. ఈవెంట్లకు వెళ్తున్నప్పుడు ఆడియన్స్ ఇంత పెద్ద స్థాయిలో రావడం నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. ఇంత ప్రేమని అందిస్తున్న ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్, రవి గారికి థ్యాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ ఇన్ ఇండియా. వాళ్ళతో పని చేస్తున్నప్పుడు ఎందుకు ఇండియాలో నెంబర్ వన్ సంస్థగా ఉన్నారో అర్థమైంది. చాలా ప్యాషన్‌తో పని చేస్తారు. సినిమా ట్రైలర్‌కి తెలుగు, తమిళంలో అద్భుతమైన స్పందన వచ్చింది. ట్రైలర్‌లో మీరు చాలా ఎంటర్టైన్మెంట్ చూసారు. సినిమాలో చాలా డ్రామా, ఎమోషన్ ఉంటుంది. మీరు ఊహించని ఎలిమెంట్స్ ఉంటాయి. అద్భుతమైన క్యారెక్టర్ చేసిన శరత్ కుమార్‌కి థ్యాంక్యూ. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. యూత్‌తో పాటు ఫ్యామిలీస్ సినిమాని ఇష్టపడతారు. దీపావళికి సినిమా రిలీజ్ అవుతుంది' అని తెలిపారు.

'ఈ సినిమా ఒక మంచి వైబ్. ట్రైలర్‌లో మీరు చూసింది 10 శాతమే. ఈ సినిమా గ్యారంటీ హిట్టు. ఇందులో చాలా మంచి ఎంటర్టైన్మెంట్ ఉంది. చాలా కొత్త కథ ఇది' అని శరత్ కుమార్ చెప్పారు.

ప్రొడ్యూసర్ రవిశంకర్ మాట్లాడుతూ,

'ఫలితం మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ప్రదీప్, మమత బైజు, శరత్ కుమార్ ఒకరికి మించి ఒకరు పెర్ఫార్మ్ చేశారు. సాంగ్స్ పెద్ద హిట్. సాయి అద్భుతమైన సాంగ్స్ ఇచ్చారు. డైరెక్టర్ కీర్తి చెప్పిన దానికంటే అద్భుతంగా తీశారు' అని తెలిపారు. 'ట్రైలర్‌కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే ఆడియో చాలా పెద్ద హిట్ అయింది. ప్రదీప్‌తో ఇది మాకు రెండో సినిమా. డ్రాగన్‌తో పెద్ద హిట్ కొట్టాం. అంతకుమించి పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి చెప్పారు.

# విజయ్ సేతుపతి, పూరి చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

విజయ్ సేతుపతి, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తొలిసారిగా కలిసి చేస్తున్న పాన్-ఇండియా సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్నారు. సంయుక్త కథానాయికగా నటిస్తోంది. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' వంటి చిత్రాలతో పాపులరైన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారని మేకర్స్ ప్రకటించారు.

యాక్షన్, ఎమోషన్, ఎలివేషన్ కలగలిసిన న్యూ జనరేషన్ మ్యూజిక్‌ని ఎక్స్‌పీరియన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి అని మేకర్స్ తెలిపారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో

నటిస్తుండగా బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ హిలేరియస్ పాత్రల్లో కనిపించనున్నారు. ప్రధాన నటీనటులు పాల్గొనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ వచ్చే



వారం ప్రారంభమవుతుంది. ఈ పాన్-ఇండియా ఎంటర్‌టైనర్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ వంటి ఐదు భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, సిఇఓ: విష్ణు రెడ్డి.

# రొమాంటిక్ మెలోడి 'దోచావే నన్నే'

ప్రియదర్శి ప్రస్తుతం 'ప్రేమంటే' చిత్రంలో నటిస్తున్నారు. 'థ్రిల్-యు ప్రాప్తిరస్తు!' అనేది ట్యాగ్‌లైన్. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వి నారంగ్ నిర్మాణంలో ఈ సినిమా రానుంది. ఆనంది హీరోయిన్. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ దీన్ని నిర్మిస్తుండగా, స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'దోచావే నన్నే' పాటను హీరో నాని లాంచ్



చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ ట్రాక్ అందర్నీ అలరిస్తోంది. సాఫ్ట్ మెలోడీకి స్టైలిష్ విజువల్స్‌ను మేళవించి ప్రేమలో ఉన్న ఎమోషన్‌ని అందంగా ప్రజెంట్ చేసింది.

ఎలిగెంట్ డ్యాన్స్ సీక్వెన్స్‌లు ఆకట్టుకున్నాయి. అబ్బీ వి వాయిస్ ఈ పాటకు ప్రాణం పోసింది. శ్రీమణి రాసిన సాహిత్యం హార్ట్ టచ్చింగ్ వుంది. ప్రియదర్శి, ఆనంది కెమిస్ట్రీ చాలా సహజంగా, హృదయానికి హత్తుకునేలా ఉంది అని చిత్రయూనిట్ తెలిపింది. సారేగామ ఈ చిత్ర ఆడియో హక్కులను సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి సహ నిర్మాత: ఆదిత్య మెరుగు, రచన, దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, ఎడిటింగ్: రాఘవేంద్ర తిరున్, డైలాగ్స్: కార్తీక్ తుపురాణి, రాజ్‌కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్.



# క్లీన్‌స్వీప్ కొట్టాలని!

- 2-0 విజయంపై గిల్‌సేన గురి - భారత్, వెస్టిండీస్ రెండో టెస్టు నేటి నుంచి - ఉదయం 9.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



బ్యాటర్లు పరుగుల వేటలో కదం తొక్కుతున్నారు. బౌలర్లు వికెట్ల జాతర సాగిస్తున్నారు. బ్యాట్‌తో, బంతితో ఆటగాళ్లు భీకర ఫామ్‌లో దూసుకెళ్తుండగా వెస్టిండీస్‌పై టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేయాలని టీమ్ ఇండియా ఎదురుచూస్తోంది. తొలి టెస్టును రెండున్నర రోజుల్లోనే ముగించిన శుభ్‌మన్ గిల్ సేన.. ఫిరోజ్ షా కోట్లలోనూ అదే ప్రదర్శన పునరావృతం చేయాలని చూస్తోంది. కనీస పోటీ ఇవ్వాలనే తపనతో కరీబియన్లు కనిపిస్తుండగా.. నేటి నుంచి భారత్, వెస్టిండీస్ రెండో టెస్టు ఆరంభం.

**న్యూఢిల్లీ:**

స్వదేశంలో టెస్టు సవాల్. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో విలువైన పాయింట్లు. ప్రత్యర్థి వెస్టిండీస్. అయితే, ఆతిథ్య భారత్ ఎటువంటి ఒత్తిడి లేకుండా రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. అగ్ర జట్టు టీమ్ ఇండియాకు సవాల్ విసరగల సత్తా, సామర్థ్యం ఉన్న నాణ్యమైన క్రికెటర్లు కరీబియన్ శిబిరంలో కరువయ్యారు. ప్రత్యర్థిని మట్టికరిపించటంపై ఫోకస్ పెట్టని భారత్.. రానున్న టెస్టు సిరీస్‌ల్లో బెంచ్ బలాన్ని మెరుగుపర్చేందుకు ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వనుంది. నేటి నుంచి న్యూఢిల్లీలో ఆరంభం కానున్న రెండో టెస్టులో భారత్ కొందరు యువ ఆటగాళ్లను పరీక్షించేందుకు సిద్ధమవుతోంది.

**నితీశ్‌కు అవకాశం**

పేస్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి భారత టెస్టు ప్రణాళికల్లో కీలకంగా కొనసాగుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో సత్తా చాటిన నితీశ్ కుమార్ రెడ్డి.. ఇంగ్లాండ్ పర్యటనలో గాయంతో అర్థాంతరంగా స్వదేశానికి చేరుకున్నాడు. బ్యాట్‌తో తడఖా చూపించిన నితీశ్ కుమార్.. బంతితో నిరూపించుకోవాల్సి ఉంది. సాధారణంగా పేస్ ఆల్‌రౌండర్లను విదేశీ టెస్టుల్లోనే ప్రయోగిస్తారు. కానీ నితీశ్ కుమార్‌ను స్వదేశీ టెస్టుల్లోనూ రెగ్యులర్ ఆటగాడిగా కొనసాగించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ఆలోచన చేస్తోంది. పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య స్థానాన్ని టెస్టుల్లో భర్తీ చేసిన నితీశ్.. త్వరలోనే వన్డేల్లోనూ అతడి పాత్రను పోషించేందుకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి.

న్యూఢిల్లీ టెస్టులో నితీశ్ బౌలింగ్, బ్యాటింగ్‌పై ఫోకస్ ఎక్కువగా ఉండనుంది. బ్యాటింగ్ లైనప్‌లో బి సాయి సుదర్శన్ మరో అవకాశం దక్కించుకోనున్నాడు. దేవదత్ పడిక్కల్ అవకాశం కోసం ఎదురుచూస్తున్నా.. తుది జట్టు కూర్పులో మార్పులకు గిల్, గంభీర్ సుముఖంగా లేరు. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తున్న సాయి సుదర్శన్ ఈ టెస్టులో మెరిస్తే.. భవిష్యత్ ప్రణాళికల్లోనూ నిలువనున్నాడు. యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ భారం మోయనున్నా.. ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా గొప్ప ఫామ్‌లో ఉన్నారు. కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా మాయాజాలాన్ని ఎదుర్కొని నిలువటం వెస్టిండీస్‌కు ఇక్కడా కఠిన పరీక్షగానే ఉండనుంది. జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

**పోటీ ఇవ్వగలరా?**

వెస్టిండీస్ టెస్టు క్రికెట్ వైభవం ఎంత వర్ణించినా తక్కువే. కానీ ప్రస్తుతం ఆ జట్టు ప్రదర్శన పసికూన కంటే దారుణంగా తయారైంది. క్రికెటర్ల ప్రాధాన్యతలు మారటం, ఐదు రోజుల ఆటకు అవసరమైన నాణ్యమైన ఆటగాళ్లు లేకపోవటం కరీబియన్ క్రికెట్‌ను వేధిస్తున్నాయి. తొలి టెస్టులో విండీస్ పూర్తిగా తేలిపోయింది. రెండో టెస్టులోనూ ఆ జట్టు నుంచి పెద్దగా ఆశించడానికి ఏమీ లేదు. కానీ యువ ఆటగాళ్లు పోరాట స్ఫూర్తితో కనీస పోటీ ఇచ్చేందుకు పట్టుదలగా కనిపిస్తున్నారు. చందర్‌పాల్, హోప్, కాంప్‌బెల్, బ్రాండన్ కింగ్, రోస్టన్ ఛేజ్‌లు ధనాధన్ ఇన్నింగ్స్‌లు ఆడగలరు. సహనంతో పరుగుల వేట సాగించకపోయినా.. దూకుడుగా ఆడుతూ మంచి స్కోరు సాధించాలనే వ్యూహంతో వెస్టిండీస్ ఉంది.

**పిచ్, వాతావరణం**

ఫిరోజ్ షా కోట్ల పిచ్ సంప్రదాయ ఉపఖండ పిచ్ తరహాలోనే ఉండనుంది. తొలి రెండు రోజులు బ్యాటర్లకు అనుకూలించనుండగా.. మూడో రోజు నుంచి స్పిన్‌కు మొగ్గు ఉంటుంది. టెస్టు మ్యాచ్ చిరు జల్లుల ఆటంకం, శీతల ఉష్ణోగ్రత నడుమ సాగనుండగా.. పిచ్‌పై పగుళ్లు తేలేందుకు కాస్త ఎక్కువ సమయం పట్టనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం మెండుగా కనిపిస్తోంది.

**తుది జట్లు (అంచనా):**

**భారత్:** యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

**వెస్టిండీస్:** చందర్‌పాల్, కాంప్‌బెల్, అలిక్, బ్రాండన్ కింగ్, షారు హోప్ (వికెట్ కీపర్), రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), జస్టిన్ గ్రీవ్స్, జోమెల్ వారికన్, ఖారీ పియర్, జొహన్ లేనె, జేడెన్ సీల్స్.

**12/12**

1987 నుంచి న్యూఢిల్లీలో భారత్ ఒక్క టెస్టు మ్యాచ్‌లోనూ ఓటమి చెందలేదు. 1987 తర్వాత ఇక్కడ భారత్ 12 టెస్టుల్లో విజయాలు సాధించగా, మరో 12 టెస్టులను డ్రా చేసుకుంది. చివరగా ఈ స్టేడియంలో వెస్టిండీస్ చేతిలోనే భారత్ పరాజయం చెందింది.

**10**

టెస్టుల్లో 4 వేల పరుగుల మైలురాయికి రవీంద్ర జడేజా 10 పరుగుల దూరంలో నిలిచాడు. ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరీ మాత్రమే టెస్టుల్లో 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన క్లబ్‌లో ఉన్నారు.

# దక్షిణాఫ్రికా ధమాకా

- ఛేదనలో నదిన్ డిక్లర్క్ అసమాన ఇన్నింగ్స్
- 3 వికెట్ల తేడాతో సఫారీ అమ్మాయిల గెలుపు
- టీమ్ ఇండియాకు తప్పని తొలి పరాజయం
- ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో ఆతిథ్య భారత్‌కు భంగపాటు. గురువారం విశాఖపట్నంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 3 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 252 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా అమ్మాయిలు 48.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించారు. టీమ్ ఇండియా పేసర్లు, స్పిన్నర్లు సమిష్టిగా మెరవటంతో ఛేదనలో దక్షిణాఫ్రికా బ్యాటర్లకు ఆరంభంలో కళ్లెం పడింది. 81/4తో సఫారీ అమ్మాయిలు ఓటమి అంచుల్లో కూరుకున్నారు. ఓపెనర్ బ్రిట్స్ (0), సునె లుస్ (5), మారిజానె కాప్ (20), బాచ్ (1), జాఫ్టా (14)లు తేలిపోయారు. ఓపెనర్ లారా (70, 111 బంతుల్లో 8 ఫోర్లు) టాప్ ఆర్డర్‌లో ఒంటరి పోరాటం చేసింది. సహచర బ్యాటర్లు నిష్క్రమించినా.. ఓ ఎండ్‌లో స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. లారాను క్రాంతి గౌడ్ అవుట్ చేయటంతో సఫారీ కథ ముగిసిందనే అనుకున్నారు. కానీ నదిన్ డిక్లర్క్ (84 నాటౌట్, 54 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగింది.

మరో టెయిలెండర్ చోలె ట్రైయాన్ (49, 66 బంతుల్లో 5 ఫోర్లు)తో కలిసి కీలక భాగస్వామ్యం నమోదు చేసిన నదిన్.. ఆయబోంగ ఖాకా (1 నాటౌట్) తోడుగా ఒత్తిడిని జయిస్తూ ఆఖరు ఓవర్లలో అదరగొట్టింది. క్రాంతి గౌడ ఓవర్లో వరుస సిక్సర్లు, ఫోర్‌తో సఫారీల వైపు మ్యాచ్‌ను లాగేసిన నదిన్.. అమన్జోత్ కౌర్ ఓవర్లో రెండు సిక్సర్లు సంధించి లాంఛనం ముగించింది. మరో 7 బంతులు ఉండగానే దక్షిణాఫ్రికా మెరుపు విజయం నమోదు చేసింది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు 49.5 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. ఓ దశలో 102/6తో కష్టాల్లో కూరుకున్న హర్మన్‌ప్రీత్ సేన.. వికెట్ కీపర్ రిచా ఘోష్ (94, 77 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులు), స్నేహ్ రానా (33, 24 బంతుల్లో 6 ఫోర్లు) మెరుపులతో భారీ స్కోరు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (9), జెమీమా రొడ్రిగస్ (0), దీప్తి శర్మ (0), అమన్జోత్ కౌర్ (13) సహా స్మృతీ మంధాన (23) నిరాశపరిచారు. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన నదిన్ డిక్లర్క్ (84, 2/52) 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది. ప్రపంచకప్ గ్రూప్ దశలో భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో ఆదివారం విశాఖలోనే ఆస్ట్రేలియాతో తలపడనుంది.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# ఎన్డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి

- రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ
- బాలికల విద్యతోనే అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** ఎన్డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి, మహిళలు ఈ రంగాల్లో రాణించడం జరుగుతోందని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ అన్నారు,గురువారం గోరంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించు కొని 1000 మంది విద్యార్థినీలతో భారీ ర్యాలీ నిర్వహించారు ,ఈ ర్యాలీని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ,జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ లు శాంతి కపోతాన్ని ఎగరవేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుండి గోరంట్ల ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగి, మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేశారు,ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఏదైనా అనుకుంటే సాధించగలమని అన్నారు. ఎంతోమంది మహిళలు ఉన్నత స్థాయి పదవుల్లో ఉండడం జరిగిందని అన్నారు. ఏ రంగంలో అయినా మహిళల ప్రాధాన్యత ఉందని అన్నారు. అందుకని ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ఆస్తిలో భాగం కల్పించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉన్నా అంతమందికి పథకం చెందేలా చేయడం జరిగిందన్నారు. వందనం పథకం ద్వారా ఎవరు ఎక్కడ డ్రాప్ అవుట్స్ కాకూడదని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కాకూడదని అన్నారు. నాణ్యతమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లను నియమించడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని, అమ్మ పేరుతో మొక్కను నాటాలని, సంరక్షించాలని అన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసేందుకు మహిళలకు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలన్నిటిని వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకొని స్థాయిలను అధిరోహించాలని అన్నారు. విద్యతోనే అన్ని అందుతాయని అన్నారు. విద్యార్థినిలు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని అన్నారు. ఎవ్వరు కూడా బడి మానివేయరాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆడపిల్లలకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను చేయడం జరుగుతోందని అమలు చేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముచ్చటించి ఏం చదువుతున్నారు, ఎంతవరకు చదువుతారు, చదివి ఏ స్థాయికి వెళతారు తదితర వివరాలను అడిగి నాణ్యత మైన విద్యను పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.



అలాగే విద్యార్థినిలు తమకు క్రీడా మైదానం లేదని తెలుపగా కలెక్టర్ వెంటనే క్రీడా మైదానాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే విద్యార్థినులు పాఠశాల ప్రాంగణములో చేసిన నృత్యాలను అందరినీ అలరించాయి. వారిలో 9వ తరగతి చదువుతున్న స్వప్న కుమారి నీ శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల, డిపిఓ సమత, తాసిల్దారు మారుతి ప్రసాద్, ఎంపీడీవో కమలాబాయి, ప్రధాన ఉపాధ్యాయులు బి ఈశ్వర ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయలక్ష్మీనారాయణ, జనసేన సంతోష్ కుమార్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సహకార సంఘం చైర్ పర్సన్ లు బెల్లాల చెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, నిడిమామిడి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా సర్పంచ్ సరోజ నాగే నాయక్, భాస్కర్ రెడ్డి, వేణు , జయరామ్, బొట్టు శ్రీనివాసులు, పచ్చ అశోక్ కుమార్, డైరెక్టర్ లు నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, సుబ్బారెడ్డి ,కన్నారెడ్డి, రామచంద్ర రెడ్డి, నరేంద్ర రాయల్, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్, కలిమ్ ఖాన్, గంగంపల్లి సుబహాన్, రోహిత్, రుద్ర, వెంకటేష్, త్యాగరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

**రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ - జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** పేద,మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతి కుటుంబానికి రూ. 15వేలు వరకు ఆదా అవుతుందని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రిఎస్. సవితమ్మ అన్నారు. గోరంట్ల మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ మాట్లాడుతూ భారతదేశం అందరిలో అగ్రగామిగా ఉండాలని, భారతదేశం అన్నిట్లో ముందుండాలని కోరుకున్న మన దేశ ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ అన్ని రంగాల్లో ముందుండాలని గొప్ప నిర్ణయంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వల్ల రాష్ట్రానికి రూ. 8వేల కోట్ల భారం పడుతుందని అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జీఎస్టీ ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ కు నాంది అని అన్నారు. ప్రతి ఉత్పత్తిలోనూ పేద ప్రజలకు ఆదావుతున్నదని అన్నారు. ఔషధ మందులపై, ప్రాణాంతక మందులపై జీఎస్టీ ద్వారా ఎంతో ఆదా అవుతుందని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌ద్వారా లబ్ధి పొందాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ లో స్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి ఏ .సి. వరకు అదేవిధంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి ట్రాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్ని రకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహాయించారన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్దిని ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి వారం ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ తగ్గింపు కారణంగా ఏ వస్తువులు ఏ మేరకు తగ్గాయి, ప్రతీ కుటుంబానికి నెలకు ఎంత మేరకు ఆదా అవుతుందనే విషయాన్నీ తెలియజేయడం జరిగిందన్నారు. రెండవ వారం వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి వినియోగించే వస్తువులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, మూడవ వారం మానవ వనరుల అభివృద్ధి, విద్య, టూరిజం తదితర వాటికి సంబంధించి అవగాహన కలిగించడం జరుగుతుందని, నాల్గవ వారం ద్విచక్ర వాహనాలు, కారులు, భారీ వాహనాలపై జీఎస్టీ తగ్గుదల అంశాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో గతంలో ధరలు, జీఎస్టీ తగ్గిన తరవాత ధరలు గురించి వ్యాపారులను అడిగి తెలుసు కోవాలన్నారు. ప్రతీ కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లులు పొందాలని కలెక్టర్ సూచించారు, ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్యాధికారులు, తాసిల్దార్ మారుతి ప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ప్రాంగణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి అన్ని గదులను పరిశీలించి వైద్యులకు, అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు,అనంతరం జిల్లా కలెక్టర్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, ఉద్యానవనము సందర్శించి తొలుత మొక్కను నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. చెత్త నుండి సంపద సేకరణ పై అక్కడి సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. అందుకు సంబంధించి నిధులు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెత్త నుండి సంపద సేకరణ తయారు సిబ్బంది, డిపిఓ సమత, తాసిల్దార్ మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్,సురేష్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, వేణు, జయరామ్, డైరెక్టర్ నబీరసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, సుబ్బారెడ్డి, సహకార సంఘం చైర్ పర్సన్ లు బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్, పాయల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, నిడిమామిడి, మల్లాపల్లి మొహమ్మద్, అశ్వర్థ రెడ్డి, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, అమానుల్లా, కలిమ్ ఖాన్ రఫీక్, ఉస్మాన్,నరసింహులు, సర్పంచ్ సరోజ నాగే నాయక్, రామచంద్ర రెడ్డితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## రాయలవారి వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

- చరిత్రకారుడు మైనాస్వామి



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9: విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయల వారి వర్ధంతిని అక్టోబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక మరియు సంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ కు చరిత్రకారుడు మైనాస్వామి విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలోని తుమకూరు జిల్లా హెూనేనహల్లి లో లభించిన శాసనం ప్రకారం శ్రీకృష్ణదేవరాయల వారు 1529 అక్టోబరు 17న మరణించినట్టు చరిత్రకారుడు నరసింహన్ పేర్కొన్న విషయాన్ని ఒక లేఖలో పొందుపరచి మైనా స్వామి కార్యదర్శి కి విజయవాడలోఅందించారు. అక్టోబర్ 17న రాయలవారి వర్ధంతి ని నిర్వహించడానికి కార్యదర్శి సుముఖత వ్యక్తం చేస్తూ సాంస్కృతిక శాఖ సంచాలకులకు లేఖను పంపినట్టు చరిత్రకారుడు విలేఖరులకు వివరించారు. కాగా ఫిబ్రవరి 16న రాయలవారి జయంతి, ఆగస్టు 7వ తేదీన కృష్ణరాయల వారి పట్టాభిషేకం ఉత్సవం తదితర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తిరుపతి, పెనుకొండ,విజయవాడలలో నిర్వహించాలని మైనా స్వామి కోరారు,రాయలవారి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ కాలమానినిలో పొందు పరచాలని చరిత్రకారుడు విజ్ఞప్తి చేశారు.

## స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 9:** గుత్తి మండలంలోని గుత్తి మోడల్ స్కూల్, ఏపిస్ డబ్ల్యూ ఆర్ స్(జి),రజాపురం స్కూల్ నందు 9/10/2025న స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా 7,8,9,11వ తరగతి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ శాంపుల్ కలె క్షన్,సాయిల్ శాంపుల్ టెస్టింగ్, జనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ విద్యార్థులకు ఉపాధ్యాయు లకు శిక్షణ ఇవ్వడం జరింగింది. భూసార పరీక్ష కేంద్రం నుండి వ చ్చిన బి.ఆర్ శేఖర్ రెడ్డి మాట్లా డుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్ట ల్,మొబైల్ అప్లికేషన్,నేల ఆరో గ్యం మరియు వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత మరియు సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి పిల్లలకు వివరించడం జరిగింది. భూసార పరీక్ష కేంద్రం ఏవో నివేదిత మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల గురించి,విశ్లేషణ పద్ధ తుల గురించి మేజరు మరియు సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గు రించి ప్రాముఖ్యత గురించి విద్యా ర్థులకు తెలియజేయడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో మండల వ్య వసాయ అధికారి గుత్తి ముస్తాక్ అహ్మద్ గుత్తి మోడల్ స్కూల్ టీ చర్ విశాలాక్ష్మి,రజాపురం బాలిక ల పాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి సైన్స్ టీచర్ శశికళ, ఏటిఎంఏ,బి టి ఎం లావణ్య,రైతు సేవ కేంద్రం సిబ్బంది రవితేజ,అరుణ,నరేంద్ర పాల్గొనడం జరిగింది.

## నిమ్మల శ్రీధర్ సేవలు అభినందనీయం

- అభినందించిన మంత్రి, కలెక్టర్
- మంత్రి, కలెక్టర్‌లకు నిమ్మల శ్రీధర్ ఘన సన్మానం




గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 9: గోరంట్ల పట్టణం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్)లో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్.సవితమ్మకి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి శాలువా కప్పి, వినాయక చిత్ర పటాన్ని బహూకరించి పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవరణలో కలుపుమొక్కల ఎక్కువగా ఉన్నందువలన విష సర్పాలు ఎక్కువ అయ్యాయి అని,మెడికల్ ఆఫీసర్ ఆఫ్తాబ్ సార్ అభ్యర్థన మేరకు జెసిబితో తన సొంతనిధులతో ఆవరణం క్లీనింగ్ చేయించిన గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్‌ని రాష్ట్ర మంత్రి సవితమ్మ మరియు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ నిమ్మల శ్రీధర్‌ని అభినందించారు, అలాగే నిమ్మల శ్రీధర్ మినిస్టర్ సవితమ్మ ని మరియు జిల్లా కలెక్టర్‌ని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కొరకు గ్రాంట్ ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయలక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్, సురేష్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, సర్పంచ్ సరోజ నాగే నాయక్,నరేష్, వేణు , జయరామ్,మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, కన్నరెడి, డాక్టర్ వినోద్ కుమార్, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్, శ్రీకాంత్, అమానుల్లా, రఫీక్ , కలిమ్ ఖాన్, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్ నాయుడు, మహేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI )